ఈనాడు
31-Jul-21 Main Edition VIZIANAGARAM SUNDAY MAGAZINE

# మొబైల్ సెక్యూరిటీతో నేర నియంత్రణ: ఎస్పీ

**నేరవార్తా విభాగం, న్యూస్‌టుడే:** జిల్లాలో అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తులను అదుపులోకి తీసుకొని, వారిపై గతంలో ఉన్న కేసులను తెలుసుకునేందుకు మొబైల్ సెక్యూరిటీ చెక్ పరికరాన్ని ఉపయోగిస్తున్నట్లు ఎస్పీ దీపిక ఎం.పాటిల్ తెలిపారు. రెండు రోజులుగా రాత్రి సమయంలో తనిఖీలు నిర్వహించి వేలిముద్రలు సేకరిస్తున్నామన్నారు. 20 సెకన్ల వ్యవధిలో పాత నేరస్థులను గుర్తించవచ్చన్నారు.

**1,063 మంది కేసులు..** జిల్లాలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగుతున్న 1063 మందిపై గత 15 రోజుల్లో కేసులు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఎస్పీగా దీపిక ఎం.పాటిల్ బాధ్యతలు స్వీకరించిన నుంచి చర్యలకు ఉపక్రమించారు. 185 మందిపై ఎఫ్ఐఆర్ వేసినట్లు చెప్పారు. మద్యం తాగి ప్రమాదాలకు కారణమయ్యే చోదకులను విడిచిపెట్టేది లేదని ఎస్పీ స్పష్టం తెలిపారు.